ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉద్యోగుల భవిష్యనిధి EPFO ప్రయోజనాల పరిధిలోకి మరింత మంది వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 వేలు ఉన్న వేతన పరిమితిని 25 వేల రూపాయలకు పెంచాలన్న ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.
2. పన్ను రేటు తగ్గింపు , మినహాయింపు, రాయితీలకు సంబంధించి ప్రభుత్వానికి సమర్పించే ప్రతిపాదనలు , దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత నివ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
3. అంతర్జాతీయ జలాల్లో భారతీయ నౌకను పాకి స్థాన్ నౌక ఢీకొట్టడంపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలియజేసింది.
4. మూడు లక్షల రూపాయల లోపు జరిపే ఎగుమతి లావాదేవీల ను రిజిస్ట్రేషన్ కం మెంబర్షిప్ సర్టిఫికెట్ నుంచి మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
5. ముస్లింల పవిత్ర తీర్థం మక్కాపై హౌతీలు డ్రోణి దాడికి పాల్పడడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది.

**కేబినెట్ EPFO-**

ఉద్యోగుల భవిష్యనిధి EPFO ప్రయోజనాల పరిధిలోకి మరింత మంది వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలవారీ వేతన పరిమితి పెంపు ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం 15 వేలుగా ఉన్న వేతన పరిమితిని 25 వేల రూపాయలకు పెంచాలన్న ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియా ప్రతినిధులతో

మాట్లాడుతూ... తాజా నిర్ణయం వల్ల కొత్తగా 51 లక్షల మందికి పైగా ఉద్యోగులకు సామాజిక సంక్షేమ లబ్ధి చేకూరుతుందన్నారు. EPFO పథకానికి ప్రభుత్వం అదనంగా ఏటా 11 వేల 339 కోట్ల రూపాయలను వెచ్చి స్తుందన్నారు. సవరించిన సీలింగ్ రేపు జరుపుకోబోయే విశ్వకర్మ జయంతి నుంచి అమలవుతుందని మంత్రి తెలిపారు.

Byte AV

2004 నుంచి 2014 వరకూ గరిష్ఠ వేతన పరిమితిలో మార్పు లేదని, 2014 సెప్టెంబర్ లో 15 వేలకు పరిమితిని పెంచామన్న మంత్రి , వేతన వృద్ధి , పెరుగుతున్న ఆదాయాలు , ఉపాధి విస్తరణల దృష్ట్యా తాజా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఉద్యోగుల పెన్షన్ పథకం ద్వారా ప్రావిడెంట్ ఫండ్ నిధులు , పెన్షన్ లు ఇకపై మరింత సులభంగా అందుబాటులోకి రాగలవని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.

NSD

**NIRMALA - TAX POLICY**

పన్ను రేటు తగ్గింపు , మినహాయింపు, రాయితీలకు సంబంధించి ప్రభుత్వానికి సమర్పించే ప్రతిపాదనలు దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇంటర్నేషనల్ టాక్స్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ ఫౌండేషన్ బెంగళూరులో నిర్వహిస్తున్న రెండురోజుల 'న్యూ ఏజ్ టాక్సేషన్ ' సదస్సు ప్రారంభోత్సవంలో సీతారామన్ ప్రసంగించారు. స్వతంత్ర పన్ను విధాన పరిశోధనను ప్రజా చర్చలో భాగంగా మార్చాలని, విధానాన్ని పరిశీలించి మెరుగుపరచాలని మంత్రి విద్యావేత్తలకు , పరిశోధకులకు, మేధో సంస్థలకు పిలుపునిచ్చారు. తన మంత్రిత్వ శాఖ చేపట్టిన బడ్జెట్ పూర్వ సంప్రదింపుల గురించి మాట్లాడుతూ ... విక్సిత్ భారత్ 2047 దిశగా పయనిస్తున్న తరుణంలో , రాబోయే రెండు దశాబ్దాలలో భారతదేశం ఎలాంటి పన్నుల వ్యవస్థను కలిగి ఉండాలనే దానిపై ఈ సంప్రదింపులు విస్తృతమైన ప్రశ్నలను లేవనెత్తాలని అన్నారు. పరపతి విధానంలోని అన్ని కోణాలనూ పరిశీలించి, ప్రభావాలను అంచనా వేసి , లాభనష్టాలను గుర్తించి, ఖజానాకు కలిగే రాబడి నష్టానికి ఆచరణీయమైన ప్రత్యామ్నాయాలను అందిస్తూ ... మంచి పన్ను విధానం

రూపుదిద్దుకోవడానికి అవసరమైన ఎంపికలను రూపొందించే దిశగా మెరుగైన పన్ను పరిశోధన జరగాలని ఆర్థిక మంత్రి సూచించారు.

NSD

**PAK SHIP ATTACK - INDIA STRONG PROTEST**

అంతర్జాతీయ జలాల్లో భారతీయ నౌకను పాకి స్థాన్ నౌక ఢీకొట్టడంపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలియజేసింది. ఇందుకు సంబంధించి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హై కమిషన్ ఛార్జ్ డి అఫైర్స్ ని పిలిపించి , ఇటువంటి ప్రవర్తన తమకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదం టూ తీవ్ర నిరసనను తెలియజేసింది. 1991 లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం , సైనిక విన్యాసాలు, సేనల కదలికలకు సంబంధించిన ముందస్తు సమాచార మార్పిడి జరగాల్సి ఉండగా , ఆ ఒప్పందాన్ని పాక్ తాజా చర్య ఉల్లంఘించిందని భారత్ పేర్కొంది. అంతర్జాతీయ జలాల్లో చోటు చేసుకున్న ఈ పరిణామం వల్ల భారత్ కు పెద్దగా నష్టం వాటిల్లనప్పటికీ , భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఒప్పందాన్ని గౌరవించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అధికార ప్రతినిధికి తెలియజేసింది. ఇస్లామాబాద్ లోని భారత చార్జ్ డీ అఫైర్స్ సైతం పాకిస్తాన్ విదేశాంగ శాఖకు నిరసనను తెలపాలని విదేశాంగ శాఖ ఆదేశించింది.

NSD

**RCMC EXEMPTION**

మూడు లక్షల రూపాయల లోపు జరిపే ఎగుమతి లావాదేవీలకు రిజిస్ట్రేషన్ కం మెంబర్షిప్ సర్టిఫికెట్ RCMC నుంచి మినహాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పోస్టల్, కొరియర్ సహా నూతనంగా ఆవిర్భవిస్తున్న చిరు ఎగుమతి వ్యాపారాలకు ప్రభుత్వ అనుమతుల భారాన్ని తగ్గించేందుకు ఈ చర్య తీసుకుంటున్నట్లు వ్యాపార పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

NSD

**SAUDI ARABIA - MAKKAH ATTACK**

గత సాయంత్రం మక్కా వద్ద తిరిగాడుతున్న ఒక హౌతి డ్రోన్ ను తమ గగనతల సేనలు నిర్వీర్యం చేశాయని సౌదీ అరేబియా వెల్లడించింది. 2017లో కూడా పూర్తి దళాలు మక్కాపై దాడి చేసేందుకు ప్రయత్నించాయని coalition forces to support legitimacy in Yemen

అధికార ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కి అల్మలికి గుర్తు చేశారు. ఇకపై ఇటువంటి దాడులు జరుగకుండా నిలవరించేందుకు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ సేనలు తగిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. సౌదీ , హౌతీల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో తాజా సంఘటన జరిగింది.

NSD

**MEA MAKKA:**

డ్రోణి దాడి పట్ల విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు మక్కాని అత్యంత పవిత్ర తీర్థంగా భావిస్తారని, ఈ నేపథ్యంలో తాజా సంఘటన ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలు త్వరగా పూర్వ స్థితికి చేరుకోవాలని భారత్ ఆకాంక్షిస్తోందని ఆయన చెప్పారు.

NSD

**ELECTRIC MOBILITY INDEX 2025**

నీతి ఆయోగ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించిన ఇండియా ఎలక్ట్రిక్ మొబిలిటీ ఇండెక్స్ IEMI 2025 ప్రకారం విద్యుత్ వాహనాల వినియోగంలో ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. విద్యుత్ వాహనాల వినియోగంలో వివిధ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలో తదుపరి స్థానాల్లో వరుసగా మహారాష్ట్ర , కర్ణాటక , చండీఘడ్ , గోవా నిలిచాయి. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా మాట్లాడుతూ ... 2047 నాటికి సంపూర్ణ వికసిత్ భారత్ ఆశయ సిద్ధి దశగా విద్యుత్ వాహనాల వాడకం , ఆర్థిక పరంగా, పర్యావరణపరంగా , వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైందని అన్నారు. 2040 నాటికి కొత్తగా అమ్ముడయ్యే కార్లలో 40 శాతం విద్యుత్ ఆధారితంగా నడిచేవే ఉండగలవని అన్నారు.

NSD

**PM-AWARDS-E-AUCTION**

వివిధ సందర్భాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అందిన బహుమతులు , మెమెంటోల ఈ అక్షన్ రేపు ప్రారంభమవుతుంది. న్యూఢిల్లీలో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ... దేశ సాంస్కృతిక

వైవిధ్యాన్ని, హస్త కళల వైభవాన్ని చాటే పెయింటింగ్ లు , వస్త్రాలు , విగ్రహాలు , చారిత్రక ప్రాముఖ్యం కలిగిన వస్తువులు వంటివి ఇందులో ఉన్నాయని చెప్పారు. వీటి అమ్మకం ద్వారా లభించే ఆదాయాన్ని ప్రధానమంత్రి నమామి గంగే ప్రాజెక్టుకు అంకితం చేస్తున్నారని చెప్పారు. పవిత్ర గంగానది పరిశుభ్రత లక్ష్యంగా ప్రారంభించిన నమామి గంగే ప్రాజెక్టుకు ఇతో దికంగా సహాయపడేందుకు పౌరులు ముందుకు రావాలని ఆక్షన్ లో భాగస్వాములు కావాలని గజేంద్ర సింగ్ షెకావత్ పిలుపునిచ్చారు.

NSD

**UAPA**

పాకిస్థాన్ కు చెందిన షెహజాద్ భట్టి నెట్ వర్క్ ను అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం UAPA కింద గుర్తించినట్లు ప్రభుత్వం తెలియజేసింది. ఆయుధాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి అనేక అక్రమ చర్యలకు ఈ సంస్థ పాల్పడుతోందని తెలియజేసింది. ఇందుకు సంబంధించి కేంద్ర హోం శాఖ గెజిట్ ప్రకటనను విడుదల చేసింది. ఉగ్రవాదం పట్ల జీరో టాలరెన్స్ అవలంభించాలన్న ప్రధానమంత్రి నిర్ణయానికి అనుగుణంగా ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లు ప్రకటన తెలిపింది.

NSD

**JAGDALPUR NIA:**

2013 జిరామ్ వ్యాలీ మావోయిస్టు దాడి కేసుకు సంబంధించి 10 మంది నిందితులకు మరణ శిక్షను ఖరారు చేస్తు చత్తీస్ గడ్ జగ్దల్ పూర్ లోని నేషనల్ ఇన్వెస్ట్ గేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. తీర్పుకు వ్యతిరేకంగా హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు నిందితులకు 30 రోజుల గడువునిచ్చింది. చత్తీస్ గడ్, బస్తర్ జిల్లాలో 2013 మే 25న మావోయిస్టులు చేసిన దాడిలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు సహా 27 మంది చనిపోగా, 35 మంది గాయాల పాలయ్యారు.

**NSD**

**REV GAZA BUILDING COLLAPSE**

గాజా సిటీలో ఇజ్రాయిల్ దాడి వల్ల ధ్వంసమైన అపార్ట్మెంట్ భవనంలో చిక్కుకుపోయిన వారి కోసం అన్వేషణ కొనసాగుతోంది. భవనం నేడు కుప్పకూలింది , ఇప్పటి వరకు ఐదుగురు పిల్లలు సహా 20 మంది పాలస్తీనా పౌరులు ఈ దుర్ఘటనలో మరణించగా , 14 మంది క్షతగాత్రులు అయ్యారని అధికారులు తెలియజేశారు. శిధిలాల్లో మరో 100 మంది చిక్కుకుపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి సహా పలు సంస్థలు సహాయక చర్యలు పాలుపంచుకుంటున్నట్లు యాఎన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అధికారి వెల్లడించారు.

NSD

**వాతావరణం**

ఈరోజు అండమాన్ నికోబార్ ద్వీపాలు, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, హర్యానా, చండీఘడ్, పంజాబ్ లలో భారీ వర్షాలు కురియవచ్చని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. కేరళ, మాహే, పంజాబ్, సిక్కిం, పశ్చిమ బంగా లోని హిమాలయ ప్రాంతాలు, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ లో కూడా ఇంచుమించు ఇటువంటి వాతావరణమే ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇక, రానున్న 2, 3 రోజుల్లో బీహార్, జమ్మూ కాశ్మీర్, లధాఖ్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గడ్, గుజరాత్ సహా పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురియవచ్చని ప్రకటన తెలియజేస్తోంది.

**NSD**

**SANJIO EP-I 16.09.2026**

**REV CABINET - EPFO**

The Union Cabinet has enhanced the wage ceiling for mandatory coverage under the Employees' Provident Fund Organisation (EPFO) from 15 thousand rupees to 25 thousand rupees per month. Addressing the media in New Delhi after the Cabinet meeting today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the decision is expected to bring more than 51 lakh additional employees within the ambit of mandatory EPFO coverage, significantly widening social security protection for workers. The annual Government outgo on this is estimated at about 11 thousand 339 crore rupees. Mr Vaishanw said that the revised wage ceiling will come into effect from Vishwakarma Jayanti tomorrow.

**(BYTE - Ashwini Vaishnaw)**

The Minister said that the EPFO wage ceiling remained unchanged throughout the decade from 2004 to 2014, before being substantially enhanced to 15 thousand rupees in September 2014. Mr Vaishnaw highlighted that the present decision carries forward this approach by further raising the ceiling to 25 thousand rupees to reflect the sustained wage growth, rising incomes and a continued expansion of formal employment over the intervening years.

**(BYTE - Ashwini Vaishnaw)**

Our correspondent reports that the approval will expand access to provident fund savings, pension protection under the Employees' Pension Scheme.

**(Voice Cast - ANAND/DIPENDRA)**

***The decision to raise the wage ceiling marks another important step towards building an inclusive, resilient and future-ready social security architecture. At present, a fresh employee joining employment at a wage above 15 thousand rupees per month is not automatically covered under the EPF framework. Raising the ceiling to 25 thousand will bring a substantial segment of employees within the statutory social security framework. The revised wage ceiling will support stronger employee retention and a more stable formal workforce resulting in sustainable employment and higher productivity. The approval will expand access to provident fund savings, pension protection under the Employees' Pension Scheme and insurance protection under the Employees' Deposit Linked Insurance Scheme. Anand Kumar, Akashvani News Delhi.***

**<><>ANAND/DIPENDRA/1734**

**SANJIO EP-I 16-09-2026**

**PM AWARDS E AUCTION**

An e-auction of mementos and gifts received by Prime Minister Narendra Modi will commence from tomorrow. Addressing the media in New Delhi, Minister of Culture and Tourism Gajendra Singh Shekhawat said that around one thousand five hundred items have been kept for auction this year including painting, textiles, statues, antiques and handicraft artworks, representing India's diverse cultures, faiths and traditional craftsmanship. Mr Shekhawat said that a total of seven thousand four hundred forty one objects were auctioned, raising fifty two crore rupees in

the previous seven editions of e-Auction. He said that the proceeds were dedicated by the Prime Minister Narendra Modi to the Namami Gange campaign for the continuous flow and cleanliness of the river Ganga. Mr Shekhawat urged people to participate in the e-auction as it will serve a noble purpose, contributing to the Namami Gange Fund.

**BYTE- Gajendra Singh Shekhawat (NSD WHATSAPP)**

The Ministry of Culture said that a total of 1498 mementos are being offered in this edition. It said that the edition features 50 identified Hero objects, representing some of the distinctive pieces in the collection. The Ministry said that it includes a silver Memento of Lord Ram from Karnataka with a base price of 13.5 lakh rupees. The online auction will continue till the 31st of October. Individuals who are interested in taking part in the process can register and participate through the official website, **https://pmmementos.gov.in.**

**<<<>>> AKSHIT/1808**

The Government has introduced an exemption from the requirement of Registration-cum-Membership Certificate (RCMC) or Certificate of Registration for small-value export consignments up to three lakh rupees. The Ministry of Commerce and Industry said the measure is aimed at reducing the compliance burden for new and small exporters and facilitating exports through Postal, Courier and other emerging channels.

**<><><>**

The government has declared Pakistan-based Shahzad Bhatti Network as a terrorist organisation under the Unlawful Activities (Prevention) Act (UAPA). The terrorist group is involved in smuggling of arms, explosives and narcotics across borders, apart from inciting youths and petty criminals into terrorism. The Union Home Ministry has issued gazette notification in this regard. The Ministry said, the decision was taken in keeping with Prime Minister Narendra Modi's vision of adopting a zero-tolerance approach towards terrorism.

**<><><>**

India has expressed deep concern at the drone attack near Makkah in Saudi Arabia. Responding to media queries regarding the drone attack, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said, the incident near Makkah is particularly concerning, given the special significance of the city to Muslims across the world. The Spokesperson further said, India expresses hope for the early restoration of peace and stability in the region.

**<><><>**

The External Affairs Ministry today summoned the Charge d'Affaires of the High Commission of Pakistan in New Delhi and lodged a strong protest over the unacceptable conduct of Pakistani naval units at sea, which led to a collision with a unit of the Indian Navy. In a statement, the Ministry said, while the incident which took place in international waters, did not cause any major damage, the conduct was in direct contravention of the Agreement between India and Pakistan on Advance Notice on Military Exercises, Manoeuvres and Troop Movements of April 1991.

**<><><>**

A Special Court of the National Investigation Agency at Jagdalpur in Chhattisgarh, today sentenced all ten convicts to death in the 2013 Jhiram Valley Maoist attack case. The convicts have been given 30 days to appeal against the verdict in the High Court. The attack took place on 25th May 2013 in Jhiram Valley in Bastar district, killing 27 people, including several senior Congress leaders, and injuring 35 others.

**GAURAV DP-I 16.09.2026**

**DAY - IMD WEATHER**

The India Meteorological Department has forecast heavy rainfall over Andaman and Nicobar Islands, Arunachal Pradesh, Assam, Meghalaya, Haryana, Chandigarh, Punjab and Delhi for today. Similar Weather Conditions are also expected to prevail over Kerala, Mahe, Punjab, Sub Himalayan West Bengal, Sikkim,Tamil Nadu, Puducherry and Karaikal for the day. The Met Department said that thunderstorms and lightning conditions are expected over Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha and Rajasthan for the next two to three days. Similar Weather Conditions are also expected to prevail over Andhra Pradesh, Chhattisgarh, Gujarat, Lakshadweep, Madhya Pradesh,Uttar Pradesh, and Uttarakhand for today.

**<><>NITIKA/DIPENDRA/1256 HRS**